★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


**CHRISTAVANAADU**
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 6 సంచిక : 13 ఎడిటర్ : వై.కనకరాజు 2012 ఏప్రిల్ 16-30 పేజీలు : 8 ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

విశ్వాసమే శ్వాస
సత్యసాయి బాబా





సైతాను అన్నీ దోచుకోగలడేమోగాని నీకు దేవునికి మధ్య ఉన్న సంబంధాన్ని మాత్రం దోచుకోలేడు.
**- సామ్యూల్ ఆర్. పట్టా** హైద్రాబాద్

ఒక మనిషిని వందేళ్లు గుర్తుంచుకోవాలంటే వందేళ్లు బ్రతకాల్సిన అవసరంలేదు. ఒక్కరోజు చాలు.
**-రాజీవ్ కనకాల**, విక్రమార్కుడు సినిమాలో






★ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు. మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(గత సంచిక తరువాయి...) ఆయన పక్షపాతం లేకుండా మంచివాళ్లకూ చెడ్డవాళ్లకూ దేవుడే. మంచి కంటే చెడు చేసేవారినే ఎక్కువగా ప్రేమించే దేవుడు. తన ప్రేమ ద్వారా చెడ్డవారి మనసులను మార్చి మంచిమార్గాన నడుపుతూ వారికి గుర్తింపు కలుగజేయుటకే ఆయన ఎక్కువగా ఇష్టపడతారు. అలా అని చెప్పి అందరూ చెడుచేసి చెడ్డవారవ్వాలని కాదు. మంచి వారెపుడు ఎవరికీ ఏ హానీ చేయరు. వారి వల్ల ఎవరికీ ఎటువంటి కష్టనష్టాలుండవు. అందువల్లే దేవుడు తన కృపను చెడ్డవారిపై కుమ్మరిస్తూ వారిని మంచిగా మారుస్తుంటారు. తద్వారా లోకంలో మంచివాళ్ల సంఖ్య పెరగాలన్నదే దైవోద్దేశం. ఈ లోకజీవితం ముగియగానే మానవులందరూ తన యొద్దకే రావాలన్నదే దేవుని కోరిక. నరకానికి జారిపోకుండా దేవుని చెంతకు చేరేందుకు మంచిగా లోకంలో జీవించగలగాలి. దేవుడు 'మంచివాడు'. ఆయన మంచివాళ్లనే తన యొద్దకు చేర్చుకొంటారు. మనిషి మంచిగా అందరి దృష్టిలో జీవించుట బహుకష్టమంటే ఎవరూ కాదనరు. ఒకరికి మంచైతే మరొకరికి చెడ్డ. మంచిగా బ్రతికేందుకు యేసుక్రీస్తు ద్వారా సుళువైన మార్గం దేవుడు ఏర్పాటు చేసారని బైబిలు చెబుతుంది. యేసుక్రీస్తు లోకంలో జీవించినంతకాలం 'మంచివాడు' గానున్నట్లు బైబిల్లో చూడగలం. అయితే అప్పట్లోనే ఆయన్ని కొందరు విభేదించినట్లును చూడగలం. అందువల్ల ఆయన చెడ్డవారా? అట్లనరాదు సుమా! లేఖనం ఏమంటుందో చూద్దాం.

★ ***వారిలో మంచివారు ముళ్ళచెట్టు వంటివారు.***

చదివారుగా! ఆనాడున్న జనాంగానికి యేసుచేసిన

2లో..

## 7వ సంవత్సరంలో ప్రవేశించబోతున్న ఆధ్యాత్మిక సామాజిక వార్తల్లో సంచలనం!

## క్రైస్తవనాడు

బైబిల్‌కు సంబంధించి అనేక మర్మగర్భవిషయాలను గతారేండ్ల నుండి ఆలవోకగా వివరిస్తున్న పేపరు 'క్రైస్తవనాడు'. ఇది చదివిన అనేకుల సాక్ష్యం. అతిత్వరలో 'క్రైస్తవనాడు' 7వ సంవత్సరంలో ప్రవేశించబోతోంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. మీ ప్రార్ధనలు 'క్రైస్తవనాడు'యెడల ఎప్పటివలే ఉంటాయని ఆశిస్తున్నాం. అలాగే మీ పరిచర్యవివరాలు కూడా మాకందించి మరింతగా సహకరించాలని కోరుతున్నాం. క్రైస్తవబోధకులు, వారి బోధలకు సంబందించిన అనేక సంచలనాత్మక విషయాలను ఇప్పటికెన్నో ప్రకటించాం. ప్రకటిస్తూనే ఉంటాం. ఇస్లాం బోధకులేగాక మరనేకమంది క్రైస్తవేతరులు బైబిల్‌పై లేవనెత్తుతున్న ప్రశ్నలకు సందేహాలకు తగురీతిన అనగా తిరిగి ప్రశ్నించలేని విధాన సమాధానాలిస్తున్నాం. ఇకపైనా ఇస్తూనే ఉంటాం. మీ వినికిడిలోకొచ్చిన ప్రశ్నలు, సందేహాలేమైనా ఉంటే విశాఖ కార్యాలయానికి వ్రాయండి. మీ కుటుంబ ప్రార్ధనల్లో 'క్రైస్తవనాడు'ను గూర్తుచేసుకోవడం మరచిపోవద్దని మరోసారి కోరుతూ... - బ్రదర్ వై. కనకరాజు.

**NORTH EAST WEST SOUTH**

**లోకోక్తి : ◆ అణచివేతకు, అజ్ఞానానికి వ్యతిరేకంగా పోరాడటానికి మానవుడు చేపట్టిన అతి శక్తివంతమైన ఆయుధం పత్రికా రచన - జేమ్స్ గార్ఫీల్డ్**




## తెలంగాణా ఎం.పి.లకు కేంద్రం ఝలక్!

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సమావేశాలుజరుగుతుండగా తెలంగాణ ప్రాంత కాంగ్రెస్ ఎం.పి.లు తెలంగాణ అంశాన్ని లేవనెత్తారు. స్పీకర్ పోడియం దగ్గర తెలంగాణకోసం నినాదాలు చేసారు. ఈ పరిణామాలపై వారు సస్పెండయారు. ఈ చర్యవల్ల తెలంగాణపట్ల కేంద్రం వైఖరి స్పష్టం చేసినట్లు భావించాల్సివస్తుందని విశ్లేషకులంటున్నారు.

## బెయిల్ రద్దు



జగన్ అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన విజయసాయిరెడ్డి ఈ మధ్యే బెయిల్‌పై బయటకొచ్చారు. బెయిల్ రద్దవటంవల్ల తిరిగి జైలుకెళ్లారు. రెండోసారి సిబిఐ ఛార్జ్ షీట్ వేసింది. దాని ప్రభావంవల్ల మరెన్ని అరెస్ట్‌లు జరగనున్నాయో!

**లోకోక్తి: ◆ క్రమమైన జీవితాన్ని అలవరచుకున్నవారు సమాజాన్ని కూడా సక్రమంగా నడిపించలరు.**

## ఎట్టకేలకు..!





మద్దెలచెరువు సూరి హత్య చేసి పరారిలోనున్న భానును ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేసారు. భానుకు చిత్రసీమతోను, రాజకీయనాయకులతోను సంబంధాలున్నట్లు తెలిసిందే. ఈ అరెస్ట్‌తో ఎవరెవరి పేర్లు బయటకొస్తాయో, పర్యవసానం ఏమవనుందోనన్న ఉత్కంఠ భానుతో సబంధాలు నెరపినవారిలో నెలకొందని తెలుస్తోంది. ఏంజరగనుందో చూడాల్సిందే!

## నమోదు తప్పనిసరి!

రాష్ట్రంలో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను ఇక నుంచి తప్పనిసరిగా ఉపాధి కల్పన కార్యాలయాల్లో నమోదు చేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను ఉపాధి కల్పన కార్యాలయాల్లో అందజేయాలని సంబంధిత యాజమాన్యాలకు సూచిస్తూ కార్మికశాఖ కార్యదర్శి డి. శ్రీనివాసులు ఉత్తర్వ్యులు జారీ చేశారు. తద్వారా నిరుద్యోగ జాబితా నుంచి ఉద్యోగాలు పొందిన వారి పేర్ల తొలగించేందుకు వీలుకలగనుంది.

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము**




(మొదటి పేజీ తరువాయి...)

బోధలు అర్థంకాలేదు. వారప్పటికే దైవోద్దేశాలను అపార్ధంగా బోధించేసారు. కాబట్టే సత్య సంబంధమైన బోధలు చేస్తున్న యేసుక్రీస్తు వారికి ముళ్లకంచెలా కనబడ్డారు. ఆయన బోధలు వారి అవివేక హృదయాలకు గుచ్చుకున్నాయి. అందుకే వారు నొచ్చుకున్నారు.

నాడే ఏమిటి నేడూ అంతేకదా. మంచివారి మాటలు చెడుపనులు చెడుబోధలు చేయువారికి ముళ్ళచెట్టుల్లానే కన్పడతాయి. కాబట్టే విబేధిస్తుంటారు. మంచి అన్పించుకుంటున్న వారిని చూస్తే సహించక నిందలేస్తూ తమ పబ్బం గడుపుకుంటుంటారు. అందువల్ల మనమైనా క్రైస్తవేతరులైనా ఎదుటివారు చెబుతున్నది మంచా చెడా అని పరీక్షించుకోవాలి. లేనియెడల ఎవర్నైనా విజ్ఞుల్ని సంప్రదించాలి. అయితే క్రైస్తవులకొక లాభముంది. అదే బైబిలు. ఎవరేమి చెప్పినా అవి అలాగున్నవా లేవాయని బైబిల్లోగల దైవోద్దేశాలతో సరి పోల్చుకొనే అవకాశం మనకుంది. అందువలన మంచిచెడులను మనం ఎరుగుట సుళువు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

లోకంలో మంచిగా కడవరకూ బ్రతుకుతూ తదనంతరం దేవున్ని చేరేందుకు యేసుక్రీస్తే మార్గము. ఆయన కోసం ఎవరైనా మంచి కార్యాలు చేస్తే ఆయనే వారినిగూర్చి సాక్ష్యమిస్తారు. అందుకు నిదర్శనంగా 'ఈ స్త్రీ నా యెడల మంచికార్యము చేసేను' అని మత్తయి సువార్తలో ప్రభువిచ్చిన సాక్ష్యాన్ని చదువగలం. అలాగే ఆయన తన పనికి పిలువబడిన వారందరినీ సమానంగా చూస్తారు. ముందూ వెనుకా అన్న బేధాలు, పక్షపాతాలు మనుష్యులకే గాని దేవునికి లేవు. ఆయన 'మంచివాడు'. అందుకు సంబంధించిన ఓ ఉదంతం బైబిల్లో ఇలా వ్రాయబడింది. ఉదయం నుండి సాయంకాలం వరకు రకరకాల సమయాల్లో తన తోటలో పనికి కుదుర్చుకున్న కూలీల జీతం విషయంలో అందరికి సమానంగా ఇచ్చినట్లుంది. తక్కువ సమయం పనిచేసిన ఓ కూలీకి తనతోబాటు సమానంగా కూలి ఇచ్చుటను ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేసిన మరో కూలి సహింపలేక పోయాడు. ఇదేం న్యాయమని అయన్ను ప్రశ్నించినట్లు చదువగలం. అక్కడాయన తోట యజమానునితో తన్ను తాను పోల్చుకున్నారు. నేను మంచివాడనై నందున నీ కడుపు మంటగా ఉన్నదా? అని ప్రశ్నించినట్లునూ చూడగలం. ఇది లోకాలోచన. పరలోకాలోచన మరోలా ఉంటుంది. ఈ సందర్భంలో యేసుమనకు నేర్పింది పరలోకాలోచన. పరలోకాలోచనలే ఈ నరలోకంలోను మనల్ని మంచిగా జీవింపజేయుగలవు. మనం మంచిగా జీవించుటకు యేసుక్రీస్తును అనుసరించుట సుళువైన మార్గము. ఆయన్నెందరో చెడ్డవారు అనుసరించి లోకస్తులచే మంచివారిగా గుర్తింపబడుతున్నారు. మంచివాడైన దేవుని అనుసరిస్తే మంచివారుగా మారుట తథ్యం. దేవుని అనుసరించుట హృదయపూర్వకమై ఉండాలి. అట్టివారికి దేవుడే సహాయకుడై ఈ లోకంలో నడిపింపు, పోషణ, రక్షణ సమస్తం చూసుకుంటారని బైబిల్లో గల దేవుని వాగ్దానాలు బయల్పరుస్తుంటాయి. అవి నమ్మాలి. ఎందుకంటే వాగ్దానము చేసిన యేసు నమ్మదగినవారు.

★ **నేనే (యేసు) గొర్రెలకు (మానవులకు) 'మంచి' కాపరిని.**

# పరిచర్యకు సహకారం ఇలానే రావాలి!

**విదేశీ, స్వదేశీయుల్ని ఉచితంగా అడుక్కొంటూ , ఆస్తులు పోగేసుకొంటూ సామ్రాజ్యాలు విస్తరించుకొనేందుకు దొంగలెక్కలు చూపేవారు క్రైస్తవులే కారు. సువార్తాపరిచర్యలకు అడక్కుండానే సహకరించే వారే 'క్రైస్తవులు'.**

**అడుక్కోవడం మానండి.. అప్పు అడగండి.. తీర్చండి.
అడుక్కోవడం హేయం! అప్పు అడగడం న్యాయం!!**

**పరిచర్యకు ఇవ్వబడింది సొంత అవసరాలకు, విలాసాలకు వాడుట హేయం.. శాపగ్రస్తం. తుదకు అట్టి వారికి తప్పదు సర్వనాశనం!**

**ప్రభువు పరిచర్యను తమ జీవితాంతం అడుక్కొనే చేస్తామంటూ దేశవిదేశాలు తిరిగేవారు దౌర్భాగ్యులే! అనగా 'భాగ్యమైన' క్రీస్తు మాటలు పెడచెవిన పెట్టిన వారే!**

పైన మీరు చదివిన వన్నీ 'పరిచర్యకు' సంబంధించినవి మరియు వాక్యంలో పట్టున్న అనేకుల స్పందనలే. దీనిపై సంపూర్ణ వివరణ బైబిలును బట్టి ఇస్తాం. రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లను మిస్సవకండి! చందాదారులై ప్రోత్సహించాలని కోరుతున్నాం. -బ్రదర్ వైకెయార్

***టిప్స్ :*** ❑ స్వచ్ఛమైన బాదం నూనె చర్మానికి చక్కని టానిక్‌లా పనిచేస్తుంది. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీములు, లోషన్లకు బదులుగా ఆల్మండ్ ఆయిల్ వాడకం మంచి ఫలితాలనిస్తుంది. చలికాలంలో అన్ని రకాల చర్మతత్త్వాల వాళ్లూ దీనిని వాడవచ్చు. ముఖంతో పాటుగా చేతులు, కాళ్లకు కూడా (చలికి ఎక్స్‌పోజ్ అయ్యేంత వరకు) రాస్తుంటే మాయిశ్చరైజర్‌గా పని చేస్తుంది. చర్మం మీదున్న మచ్చలు, గీతలు వంటివి తొలగిపోతాయి.

❑ ఒక్కొక్కసారి స్నానం చేసినా, ఏ సబ్బుతో ముఖం కడిగినా తాజాగా ఉన్నట్లనిపించదు. కాలుష్యం చర్మరంధ్రాల్లో పట్టేసినప్పుడు, జిడ్డు మరీ ఎక్కువగా ఉన్నప్పుడు ఇలా ఉంటుంది. ఈ సమస్యపోయి ముఖం తాజాగా, శుభ్రంగా ఉండాలంటే బొప్పాయి గుజ్జు చక్కని మందు. మమూలుగా ప్యాక్‌కు వాడేకంటే ఎక్కువ మోతాదు గుజ్జు అవసరమవుతుంది. ముందుగా సగం గుజ్జును ముఖానికి, మెడకు పట్టించాలి. పది నిమిషాల తర్వాత తుడిచేసి ముఖానికి ఆవిరిపట్టాలి. ఆవిరి పట్టిన తరువాత మిగిలిన గుజ్జుతో ప్యాక్ వేయాలి. ఆరిన తరువాత చన్నీటితో కడగాలి.

### డా.ఎన్. జయకుమార్ రావు పర్యవేక్షణ, ఆధ్వర్యంలో

# రన్ ఫర్ జీసస్

***ఏప్రిల్ 7, విశాఖపట్నం :*** 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ రాష్ట్రవ్యాప్తంగా జరపాలన్న ఆరాధన టి.వి. ఆకాంక్షను ఆయా ప్రాంతాల్లో గల అనేకమంది క్రైస్తవవనాయకులు తీర్చారు. అందులో భాగంగానే విశాఖపట్నంలో ఈ కార్యక్రమానికి డా. ఎన్. జయకుమార్‌రావు నిర్వహణ బాధ్యతలు వహించారు. క్రైస్తవ సంఘాలు, సంస్థలు కలిసి, దాదాపు 2500 మంది ఉదయం 6:30 గంటలకు 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ జి.వి.యం.సి. దగ్గర గల గాంధీ విగ్రహంవద్ద మొదలై బీచ్‌రోడ్‌లో గల వై.యం.సి.ఎ. వరకు సాగింది. శాసనసభ డిప్యూటీ స్పీకరు మల్లు బట్టి విక్రమార్క, జి.వి.యం.సి. కమీషనర్ రామాంజనేయులు ముఖ్యఅతిథులుగా వచ్చారు. ఈ పరుగును ప్రేమకోసం, ఆప్యాయతకోసం చేస్తున్న పరుగుగా కమిషనర్ రామాంజనేయులు అభివర్ణించారు. క్రిస్టియన్ మైనారిటీ జె.ఎ.సి. ఆధ్వర్యంలో నాయకులు, క్రైస్తవ నాయకులు, వృధ్ధులు, యువకులు, పిన్నలు, స్త్రీలు జెండాలతో, బ్యానర్లతో పాల్గొన్నారు. యేసుక్రీస్తు మరణ పునరుత్థానాలను గురించి పలువురు పాస్టర్లు ప్రసంగించారు. చివరగా మల్లు బట్టివిక్రమార్క ఉపన్యసిస్తూ.. జీసస్ సమసమాజ నిర్మాణంకోసం తాడిత పీడిత ప్రజలకోసం సర్వమానవ కళ్యాణం కోసం సిలువమీద రక్తం చిందించాడన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజలందరూ ఐకమత్యంతో క్రీస్తు రాజ్యంకోసం, శాంతియుత సమాజంకోసం పాటుపడాలన్నారు. 'రన్ ఫర్ జీసస్' హైద్రాబాద్‌లో జరిగే కార్యక్రమానికి ఢిల్లీ నుంచి వచ్చిన ఏ.ఐ.సి.సి. జనరల్ సెక్రటరి ఆస్కార్ ఫర్నాండిజ్‌ని అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యపట్టణాల్లో నిర్వహించబడుతున్న రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని బట్టి ఆయన ఆనందం వెలిబుచ్చారు. ఆపై వందన సమర్పణతో నాటి సభ ముగిసింది.

**MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)**
**(A Theological Institute of Vision Natives)**
***Affiliated to Senate of Serampore College (SSC)***



(Batch of 2010-2011)

**Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives.* MCT trains nationals, as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.**

**COURSES OFFERED**

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | SSC Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B. D) | SSC Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | MCT Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | MCT Certificate | 1 Year | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of :

**Master's College of Theology**
Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041, Andhra Pradesh, South India
Phone No : 0891- 2739803 & 2526342 ; e- mail : mctvizag@sify.com

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 6 సంచిక : 13 2012 ఏప్రిల్ 16-30

# మహిమెవరికి ఇస్తున్నారు?!



క్రైస్తవుల్లో అనేకులు అతి దీన స్థితిలోనుండి ధనవంతులుగా ఎదిగామని చెప్పుకొనుట వింటుంటాం. కానీ అదే వ్యక్తులు ధనం కల్గిన తర్వాత క్రీస్తుకు మహిమ ఇచ్చుటలో భ్రష్టులైపోతున్నారని లేఖన ప్రేమికులు చెప్తుంటారు. అట్టి వారి జీవితాలు గమనిస్తే ఆ మాటలు యధార్థలన్పించకమానదు. ఏమీ లేని స్థితిలో ఏ పట్టింపులు, ఆచార వ్యవహారాదులు పాటించక కేవలం యేసు భజనే చేస్తారు. ప్రభువు వీరిని నమ్మి తన సేవ బహు ఘనంగా జరుపుతారని 'లోకంలో' అభివృద్ధి పరుస్తారు. అప్పుడు మొదలవుతుంది వీరిలో భ్రష్టత్వం. అప్పటి నుండి లోకస్తుల మాటలే వీరికి శిరోధార్యం. లోకాన్నే అనుసరిస్తారు. వీరి ఇండ్ల నిర్మాణాల్లో 'వాస్తులు'పాటిస్తారు. వీరి వాహనాలకు 'లక్కీ' నెంబర్లు అని భ్రమపడ్తూ 9,7 టోటల్ సంఖ్య వచ్చేలా నెంబర్లను 'అధిక సొమ్ము' వెచ్చించి కొంటుంటారు. ఇవన్నీ లోకాచారాలు, నమ్మకాలు. అవి వారికి సరి అన్పించవచ్చు. ఆ సంగతి మనకు అప్రస్తుతం; కానీ క్రీస్తునంగీకరించిన వారికి అవసరమా? అన్నదే నా ప్రశ్న. ఎందుకంటే ఆయా నమ్మకాలున్న క్రైస్తవేతరులు మీరు వాస్తుప్రకారం కట్టిన ఇంట్లో ఉన్నారు కాబట్టే బాగున్నారు. మరియు లక్కీ నెంబరు గల వాహనం వాడుటవల్లే మీ ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయంటే వీరు ఎలా కాదనగలరు. అప్పుడు మహిమెవరికి చెందుతుంది? ఆలోచించాలి. మహిమ క్రీస్తుకా లేక లోకాచారాలకా? జవాబివ్వగలరా? ఏమీ లేని వారిని 'లోకంలో' ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన యేసుని విడచి లోకాన్ని వెంటాడుట ఎంత దౌర్భాగ్యం! యేసుపై అట్టి వారికి అపనమ్మిక ఏర్పడి లోకాన్ని వెంటాడుతున్నారని భావించాలా? వీరిని కడవరకూ యేసుక్రీస్తుప్రభువు కాపాడలేరా? నమ్మిన యేసునే వంచించుట కాదాయిది?! దేవుని ఎవరైనా మోసగించగలరా? లేరు సుమా! అందుకే అట్టి వారికి తదుపరి కాలంలో అనేక కష్టనష్టాలు సంభవించుట చూస్తుంటాం. దానిక్కారణం 'రక్షకుడైన యేసుని' విడచి 'లోకాన్ని' వెంటాడుటయే. క్రైస్తవనాడు పాఠకులు అట్టి వారిని నిలబెట్టి ప్రశ్నించి సరిచేయాలి. అదే మనకు ఆశీర్వాదకారణాల్లో ఒకటి కావాలి. ఒకరిని హెచ్చించువాడను, తగ్గించువాడను నేనే అన్న దేవుని మాట ఎల్లప్పుడు అట్టివారికి గుర్తుచేయాలి. వాక్యాన్ని మాత్రమే ఆచరణలో చూపాలి. అప్పుడే మనవల్ల 'మహిమ' దేవునికే చెందుతుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'.

(....ఇది మునుపటిదే ! పాఠకుల కోరికపై మరలా రిపీటైంది!!)

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

మరణాంతరం..?

# ఇక లేరు! వెళ్లి 'పోయారు' ?!

మరణిస్తేనా... ఏముంది, ఎవరి ఆచారాలనుబట్టి వారు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఏడ్చేవారు కొందరు. బాధపడేవారు మరికొందరు. ఓదార్చేవారు ఇంకొందరు. లోలోపల తిట్టుకొనేవారూ ఉండొచ్చు. సమయం గడుస్తున్న కొలది మరణించినవారి శరీరం (శవం) మట్టికి దగ్గరవుతుంది. క్రమంగా మట్టిలో కలిసిపోతుంది. ఎటువంటి ఆచార కార్యక్రమాలు నిర్వహించినా మరణించినవారు చేరేది మట్టిలోకే. ఆపై వారి సన్నిహితుల్లో కొంతకాలం బాధ, వేదన. కాలం గడుస్తున్నకొలది జ్ఞాపకార్థ కూడికలు, వర్థంతులు ఇలా చాలానే ఉన్నాయి. మరణించినవారు ఈ భూమ్మీదలేకపోయినా వారి జ్ఞాపకాలు మాత్రం చాలామందిలో పదిలంగానే ఉంటాయి. సందర్భానుసారంగా గుర్తుకొస్తూనే ఉంటారు.

**ఇక్కడో చిన్న ప్రశ్న :** మరణించినవారు ఈ లోకంలో తమ జీవితాన్ని ముగించారని అర్థమౌతుంది. ఆ సందర్భాన మాట్లాడే మాటల్లో చనిపోయివారిని గూర్చి వెళ్లి 'పోయారు' అనుట మనం వింటుంటాం. సరే, మంచిదే! వారు ఇక్కడ మరణించారు. మరి ఎక్కడికి 'పోయారు?'

పై ప్రశ్నకు జవాబు ఒక్కొక్కరు ఒక్కోలా చెబుతుంటారు. అందు ఇది ఎక్కువగా ఉంటుంది.

### ఏమో! తెలియదండి..

మరి, వెళ్లిపోయారు అంటున్నారుగదా ఎక్కడికి వెళ్లారు అనడిగితే ఏమో తెలియదండి అంటారేంటి అని అవకాశాన్నిబట్టి ప్రశ్నిస్తే... అందరూ సాధారణంగా అలానే అంటారు గదా. అందుకే మేమూ అనేసామంటారు. ఇంకా అవన్నీ మాబోటివారికి ఎలా తెలుస్తాయి. లోకంలో బ్రతుకు సంతోషంగా గడవడమే గగనమన్పిస్తుదని అంటారు. ఇకపై మా జీవితాలు ఎలా ఉంటాయో అర్థంకాక మేము నిరంతరం ప్రయాసపడుతుంటే.. 'పోయిన' వారు ఎక్కడికి పోయారన్న విషయాన్ని గూర్చి ఆలోచించే తీరికెక్కడని అంటుంటారు. లోకంలో ఆస్తులు, అంతస్తులు, పేరు ప్రతిష్ఠలు పొంది చని 'పోయిన'వారిని గూర్చి మరెక్కువ చర్చలు జరుగుతుంటాయి. సంవత్సరానికోసారి చనిపోయినవారిని గుర్తుచేసుకుంటూ జయంతి వర్ధంతులు జరుపుట చూస్తున్నాం. ఇది లోక రివాజు.

**ఆస్తికుల జవాబు :** చనిపోయినవారు చేసిన పనులను బట్టి స్వర్గానికో నరకానికో వెళ్తారు. వారి క్రియలే ఆ సంగతి తేలుస్తాయంటారు. ఎవరైనా వారి కుటుంబీకులకు ఏం చేసారో ముఖ్యం కాదు గాని వారు సమాజానికి ఎంత మేలు చేసారోనన్నదే ప్రాముఖ్యం. ఇది అత్యధికుల వాదన. చనిపోయినవారు చేసిన పాపపుణ్యాలే నిర్ణయిస్తాయి వారు చేరేది స్వర్గమా లేక నరకమాయని. ఇక నాస్తికుల వాదనలెలా ఉంటాయో వచ్చే సంచికలో చర్చిద్దాం! మా కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోమని కోరుతున్నాం.

**లోకోక్తిలు : చెడు దృక్పథం ఉన్న వ్యక్తి ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ లోకంలోని ఏదీ సాయపడదు. అలాగే మంచి దృక్పథం ఉన్న వ్యక్తిని సాధించనీయకుండా ఈ లోకంలో ఏదీ ఆపలేదు. - థామస్ జెఫర్సన్**

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

**Head Office :** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
**Branches : MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

# బుద్ధి జ్ఞానం లేనోళ్లే... కువిమర్శకులు!

అవును, బుద్ధి జ్ఞానం లేనివారే 'క్రైస్తవనాడు' పై కువిమర్శలు చేస్తుంటారు. పాఠకులిది గమనించాలి. వారి విమర్శల్లో దైవజ్ఞాన సంగతులుండవు. అంతా లోకజ్ఞానానుసారమే. దీని వల్లే వారు దైవజ్ఞానాన్నెరుగక, మనబోటివాళ్లు చెప్పినా వినక, పెడచెవిన పెట్టేస్తుంటారు. వారిష్టప్రకారమే వారి మాటలుంటాయి. చేతలూ ఉంటాయి. మేమైతే సద్విమర్శకు వెంటనే స్పందించే గుణం కలవారము. దేవుని జ్ఞానాన్ని ఆయన చిత్తానుసారంగా తెలుపుటకు వెరవం. దుర్బోధకులెంతటి వారైనా, 'లోకంలో' వారికెంతటి గుర్తింపున్నా వారి దుర్బోధలను ఖండించుటకు వెనుదీయం. 'సత్యము' కోసం పోరాటమంటే మాకెంతో వేడుక. అందుకోసమే ప్రతి దినం మా ఆరాటం. దానికి సాక్ష్యాలే 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడుతున్న విషయాలు. అవి అనేకులింతవరకు ఎరుగనివి. అవి మమ్మల్ని ఆశ్చర్యచకితులను గావించాయని పాఠకులెందరో మాకు చెబుతుంటే అట్టి పాఠకులను మాకు పరిచయం చేసిన దేవునికి స్తుతులు చెల్లింపని రోజు మా జీవితంలో లేదు. అట్టి రోజులు మా జీవితాన అప్రతిహతంగా సాగేట్లు చూస్తున్నందుకు 'దేవునికి స్తోత్రము'.

పాఠకులకు మేమిస్తున్న భరోసా ఇదే 'బైబిలుకు భిన్నంగా ఎవరు బోధించినా దాన్ని ఖండిస్తాం. సత్యమేంటో నిర్ద్వందంగా తెలుపుతాం. అందు తన మన తేడాలుండవు. పక్షపాతం ఏకోసానా ఉండదు'. 'క్రైస్తవనాడు పేపరు' కేవలం మమ్మల్ని పోషించుకోడానికే ప్రారంభించ లేదు. మా ఆధిక్యతలను పెంపొందింపజేసుకోడానికో, 'లోకంలో' ఏదోపొంది అతిశయం వెలగబెట్టుటకో 'క్రైస్తవనాడు' ద్వారా మేమెన్నటికీ ప్రయత్నించం. ఇలా చెప్పాలంటే ఎవరికైనా 'దమ్ముండాలి'. ఆ దమ్ము క్రీస్తును కలిగిన వారందరికీ ఉంటుంది. అంతేకాదు నిర్భయ జీవితముంటుంది. ఇంకేదోలేదని చింతించే స్థితి క్రైస్తవులకుండరాదు. 'క్రైస్తవనాడు'తొలి పేపరునుంచి ప్రభువు చిత్తమైనంత కాలం సత్యవాక్యాన్ని సుళువుగా తెలిపేదిగానే ఉంటుంది. మేమెరిగింది, వాక్యాసక్తిగల మరనేకులు ఎరిగింది అందరికి చేరవేయుటే 'క్రైస్తవనాడు' ప్రారంభ ముఖ్యోద్దేశము. మొదట్నుంచీ అదే ఒరవడి. తుదమట్టుకు అదే మాదిరి. ఇది 'క్రైస్తవనాడు'కే చెల్లిందన్న అత్యధికుల నమ్మకాన్ని మేమెన్నడూ వమ్ముచేయం. అందుకు మన తండ్రియైన దేవుడు, ఆయన కుమారుడు మరియు మన రక్షకుడైన యేసుక్రీస్తుతో మాకు గల సహవాసమే కారణం. ఆ కారణమే 'క్రైస్తవనాడు పేపరు'కు రాష్ట్రవ్యాప్తంగా ఇట్టి ఘనత ఇచ్చింది. ఇది మా బలీయమైన నమ్మకమేగాక అనేకమంది పాఠకుల ఆదరణాపూర్వక ప్రార్ధనకూడా. ఆ నమ్మకాన్ని మా కడవరకు నిలబెట్టుకొనేందుకు నేను నా కుటుంబం శాయశక్తులా ప్రయత్నిస్తూనే ఉంటాం. దేవుని దయ, మనుష్యుల దయ పొందుతూనే ఉంటాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

\- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

## ఏప్రిల్...నాడు! History...'APRIL'!

**29 ఏప్రిల్**

❖ క్రీ.శ. 1945 రెండో ప్రపంచయుద్ధం – ఇటలీలోని జర్మనీ సైన్యం అమెరికా, రష్యా, బ్రిటన్ తదితర దేశాల నేతృత్వంలోని సంకీర్ణ సైన్యానికి బేషరతుగా లొంగిపోయింది. దీనితో పరాజయం పరిపూర్ణమనుకున్న హిట్లర్ మనసులో ఏం ఆలోచించుకున్నాడో ఏమో... అప్పటికి చాలా ఏళ్లుగా సన్నిహితంగా ఉంటున్న ఇవాబ్రౌన్‌ను పెళ్లిచేసుకున్నాడు. తన ఆస్తులన్నీ పార్టీకి చెందాలని ఆఖరి విల్లు, పొలిటికల్ టెస్టిమెంట్లు చేయించాడు. తాను ఎలా ఆత్మహత్య చేసుకోవాలో సూచించామని వ్యక్తిగత వైద్యుడు వెర్నర్ హస్సేను అడగ్గా సైనేడ్ (విషం) తీసుకుని, తలపై తుపాకీతో కాల్చుకోవాల్సిందిగా అతను సూచించాడు. ఆ సలహా మేకు జర్మనీ డెత్‌స్క్వాడ్ 'ఎస్సెస్' నుంచి సైనేడ్ క్యాప్స్యూల్స్ తెప్పించాడు.

**30 ఏప్రిల్**

❖ క్రీ.శ. 1945లో జర్మనీ నియంత హిట్లర్ మరణం. తన ఆత్మహత్యకు ముందు రోజే అన్ని ఏర్పాట్లూ చేసుకొన్న హిట్లర్ ఆ రోజు మధ్యాహ్నం తన సన్నిహితుడు గోబెల్స్, వ్యక్తిగత కార్యదర్శి బోర్మన్ తదితరులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశాడు. రెండున్నరకు భార్య ఇవాబ్రౌన్‌తో కలిసి తన స్టడీరూంలోకి వెళ్లాడు. మిగిలిన వారంతా విచారవదనాలతో అక్కడే కూర్చుండిపోయారు. మూడున్నరకు... ఆ గదిలోంచి తుపాకీ పేలిన శబ్దం వినిపించింది. కొద్ది నిమిషాల అనంతరం గోబెల్స్, బోర్మన్ లోపలకి వెళ్లారు. ముందుగా సైనేడ్ తీసుకుని, ఆపై 7.65mm పిస్టల్‌తో కాల్చుకుని చనిపోయిన హిట్లర్ ఒక సోఫాలో ఒరిగిపోయి కలిపించాడు. ఇవాబ్రౌన్ మృతదేహం మీద ఎలాంటి తూటా గాయాలూ లేవు. ఆమె విషయం తాగి మరణించింది. హిట్లర్ మరణించినట్టు జర్మన్ రేడియో మే ఒకటో తేదీన ప్రపంచానికి ప్రకటించింది.

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## జాతీయ మైనార్టీ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మైనారిటీలకు గల వివిధ పథకాలు



పాస్టర్ కె. సుందర్ రాజు

### ఋణ వివరాలు:

ఎంపిక అయిన విద్యార్థులకు ఈ క్రింది ఖర్చుల నిమిత్తం ఋణ సదుపాయం కల్పించబడును.

1. అడ్మిషన్ మరియు ట్యూషన్ ఫీజు చెల్లించుటకు
2. పాఠ్యపుస్తకములు మరియు పరికరాలు కొనుగోలు చేయుటకు
3. పరీక్ష ఫీజు చెల్లించుటకు
4. భోజనం మరియు హాస్టల్ వసతి సౌకర్యాల బిల్లుల కొరకు

పై ఖర్చుల నిమిత్తం అయ్యే మొత్తం గానీ లేదా రూ. 75.000/- వరకు రుణంగా మంజూరు చేయబడును.

మైనారిటీలు నివసించే ప్రాంతాల అభివృద్ధి మౌలానా ఆజాద్ విద్యా ఫౌడేషన్ ద్వారా పథకాలు కలవు.

### కోర్సుల వివరాలు:

1. కంప్యూటర్ అప్లికేషన్స్ - హార్డ్‌వేర్ మెయింటెనెన్స్
2. లైబ్రరి అండ్ ఇన్‌ఫర్మేషన్ సైన్స్
3. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ
4. ఈ - కామర్స్
5. ఎక్స్ పోర్ట్ మార్కెటింగ్
6. ఇన్సూరెన్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్
7. ఫ్యాషన్ డిజైనింగ్, అపరేట్ డిజైనింగ్, మర్చంటైజింగ్
8. హైజీన్
9. నర్సింగ్, మిడ్‌వైఫరి

మరిన్ని వివరాలున్న
**'నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం'**
పుస్తకం కావాలన్నా, పాస్టర్ సుందర్‌రాజుగారిని కలవాలన్నా....
**పాస్టర్ కె. సుందర్‌రాజు**
ఫౌండర్ & ప్రెసిడెంట్: ఆల్ క్రిస్టియన్ రైట్స్, స్వర్ణముఖి నగర్ (తెట్టు),
శ్రీకాళహస్తి - 517 644

### మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌడేషన్

**లక్ష్యం:** సమాజంలో విద్యాపరంగా వెనుకబడిన వర్గాలు, ప్రధానంగా మైనారిటీలు ఇతర వర్గాలలో విద్యను పెంపొందించడం.

**సహాయ పరిధి:** విద్యాపరంగా వెనుకబడిన మైనారిటీలకు చెందిన బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు ఏర్పర్చేందుకు విస్తరించేందుకు ఆర్థిక సహాయం అందించడం. విద్యాపరంగా వెనుకబడిన మైనారిటీలకు చెందిన సంస్థలలో ప్రయోగశాల పరికరాలు, ఫర్నీచర్ మొదలైన వాటిని కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం అందించడం.

**నిధులందించే పద్ధతి :** సంస్థకు రూ.50లక్షల చొప్పున సహాయం అందిస్తారు.

అర్హత: గత మూడేళ్లుగా ఉనికిలో ఉన్న, నమోదైన సంఘాలు, ట్రస్టులను సహాయం కోసం పరిగణిస్తారు.

ఎలా దరఖాస్తు చేసుకోవాలి: నిర్దేశిత నమూనాలో సంస్థలు, సంఘాలు నమోదు తేది, రిజిస్ట్రేషన్ నంబర్, గత మూడేళ్ల ఆడిటేడ్
ఖాతాలో వివరాలతో ఈ క్రింది అడ్రస్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ది. సెక్రటరీ, మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌడేషన్
198-1, ఫార్య్యూచన్ టవర్, 3వ అంతస్తు, రమేష్ మార్కెట్
ఈస్ట్ ఆఫ్ కైలాష్, న్యూఢిల్లీ - 110065
ఫోన్ :26443770/26442771

పట్టణ వక్ఫ్ ఆస్తులు

**లక్ష్యం:** ఆక్రమణదారుల నుండి ఖాళీగా ఉన్న వక్ఫ్ భూమిని కాపాండండి. సంక్షేమ కార్యకలాపాల నిష్పత్తిని పెంపొందెందుకు, మరింత ఆదాయం ఏర్పరచేందుకు దాన్ని వాణిజ్యపరంగా అభివృద్ధి పరచడం.

**పరిధి :** వక్స్ భూమిపై అభివృద్ధి, ప్రాజెక్టు కోసం వక్స్ సంస్థలకు రుణాలు విస్తరించడం. అందులో భాగంగా వాణిజ్యపరంగా అనుకూలమైన భవనాలు ఉదాహరణకు షాపింగ్ కాంప్లెక్స్, రెసిడెన్సియల్ కాంప్లెక్స్, షాది మహల్, శీతల కేంద్రం, హాస్పిటల్ భవనం మొదలైన వాటిని చేపట్టడం. నిధులందించే పద్ధతి : వక్స్ సంస్థలకు రుణాలు విస్తరిస్తారు. దాన్ని మండలికి, రుణం పొందిన సంస్థలు వాయిదాల ప్రకారం చెల్లిస్తారు. చెల్లించాల్సిన మొత్తం ఆరు శాతం వడ్డీతో రుణంపొందిన సంస్థ, మండలికి చెల్లించవలసి ఉంటుంది.

# 'పిల్లలు పాపులు కారు' మరియు 'ఆ ప్రవక్త యేసే'

'పిల్లలు పాపులు కారు' (ఫిబ్రవరి, మార్చి పేపర్లలో) 'ఆ ప్రవక్త యేసే' (ఏప్రిల్ పేపరులో) ఇచ్చిన వివరణలపై అనేకులు ఆశ్చర్యానందాలను వ్యక్తపర్చారు. వాక్యం కోసం ఇట్టి నిబద్ధతను, పోరాటాన్ని తద్వారా దేవుని సత్యవాక్యమును అనేకులకు వెల్లడిపరిచే ఆరాటాన్ని కలిగున్న పేపరు 'క్రైస్తవనాడు' అని అభినందించారు. ఇట్టి స్థితి పేపరు నడుపుతున్న కుటుంబాల్లో 'క్రైస్తవనాడు' కుటుంబానికే దక్కిందనుట అతిశయోక్తికాదన్నారు. 'క్రైస్తవనాడు' ద్వారా దేవుని వాక్యం మర్మాలు మరింత విస్తరించేందుకు తమ కుటుంబ ప్రార్ధనల్లో ప్రార్ధిస్తామని తెలిపారు. వారందరికి 'క్రైస్తవనాడు' కుటుంబం తరపున వందనాలు తెలియజేస్తున్నాం. ఈ పరిచర్యలో పాలివారందరికొరకు, పాఠకులందరికొరకు మా అనుదిన కుటుంబ ప్రార్ధనలో గుర్తుచేసుకుంటున్నామని తెలియజేస్తూ గురియొద్దకే పరిగెడుతూ... *మీ అభిమానానికి పాత్రుడైన* ***బ్రదర్ వై. కనకరాజు & ఫ్యామిలీ.***

## ఇస్లాం బోధకులు మరియు క్రైస్తవేతరుల్లో అనేకులు బైబిల్‌పై లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబులు

**కొందరు ఇస్లాం బోధకులు బైబిల్లో తప్పులంటూ అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అందులో కొన్నింటికి క్రీ.శ. 2010 'క్రైస్తవనాడు' పేపర్లలో జవాబులు ఇచ్చాం. వాటినే అనేకుల కోరికపై మరల ఈ పేపరునుంచి ఇస్తున్నాం. అవేగాక మా దృష్టికొచ్చిన అన్ని ప్రశ్నలకు జవాబులు వరుసగా ఇస్తాం. చదవండి... అనేకులచే చదివించండి... మీకు వీలున్నంతమట్టుకు మరనేకులతో పంచుకోవాలని కోరుతున్నాం. ఇస్లాం బోధకులేగాక క్రైస్తవేతరుల్లోను అనేకులు బైబిల్‌ను విమర్శిస్తూ, ప్రశ్నిస్తున్న ప్రతిదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలన్న నిర్ణయం 'క్రైస్తవనాడు' కలిగుంది. ప్రతి ప్రశ్నకు లేఖనానుకూలంగా తిరిగి ప్రశ్నించలేని విధంగా జవాబులిస్తూ అందర్నీ ఆయత్తపర్చడమే 'క్రైస్తవనాడు' ఆశయాల్లో ఒకటి. ఈ జవాబులు క్రైస్తవులందరికి చేరాలంటే ఒక్క క్రైస్తవనాడుకే సాధ్యం కాకపోవచ్చు, అందువల్ల పాఠకులందర్నీ ఈ విషయంలోనూ ఎప్పటివలే సహకరించాలని కోరుతున్నాం. - క్రైస్తవనాడు ఫ్యామిలీ.**

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

ప్రశ్న : **వ్యభిచారం చేస్తూ పట్టబడిన స్త్రీని యేసు రాళ్లతో కొట్టలేదు కాబట్టి ఆయన ధర్మశాస్త్రాన్ని నెరవేర్చక ఉల్లంఘించారు. జనసమూహంలో అందరూ పాపం చేశారు కాబట్టి ఆమెను రాళ్లతో కొట్టలేదు. మరి, యేసు కూడా కొట్టలేదంటే దానిక్కారణం ఆయనా పాపం చేశారా లేదా? ధర్మశాస్త్రాన్ని కొట్టి వేయుటకు రాలేదని, నెరవేర్చుటకే వచ్చానన్న ఆయన మాటనే ఆయన తప్పి అబద్ధికుడయ్యారా లేదా? ఇదీ ఇస్లాం బోధకుల ప్రశ్న.**

***జవాబు :*** ప్రభువునందు ప్రియులకు!

బైబిలు చదువునప్పుడు ప్రతి అక్షరం జాగ్రత్తగా చూచుకొని చదవాలి. అక్షర దోషం అర్థాన్ని చంపుతుందని 'క్రైస్తవనాడు' మొదటినుంచీ చెబుతూనే ఉంది. అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే తెలుసన్న లేఖనం ప్రకారం బైబిలును ధ్యానించునపుడు ఎవరికైనా దేవుని ఆత్మ తోడుండాలి. అట్టివారు బైబిలునందు ఏ సందేహానికైనా, ప్రశ్నకైనా సరిగా ప్రత్యుత్తరమీయగలరు. వారు ప్రశ్నించినప్పటి సందర్భం, అక్కడ యేసు పలికిన మాటలు ఎలా ఉన్నాయో జాగ్రత్తగా చూద్దాం...

★ **ఆయన తలయెత్తి చూచి-'మీలో' పాపములేనివాడు మొట్టమొదటి ఆమె మీద రాయి వేయవచ్చునని వారితో చెప్పి....(పెద్దా, చిన్నా, ఎవరూ ఆమెను కొట్టలేదు. వెళ్లిపోయారు.) యేసు తలయెత్తి చూచి - 'అమ్మా' వారెక్కడనున్నారు? ఎవడును నీకు శిక్ష విధింపలేదా? అని అగిడినప్పుడు, ఆమె-లేదు ప్రభువా అనెను. అందుకు యేసు - నేనును నీకు శిక్ష విధింపను; నీవు వెళ్లి 'ఇకను' పాపము చేయకుమని ఆమెతో చెప్పెను.**

ప్రశ్న ఉత్పన్నమైన బైబిలులో సంఘటన పైన మీరు ఆసాంతం చదివారని నా నమ్మకం. యేసు పాపులను రక్షించడానికే ఈ లోకానికి వచ్చారు. శిక్షించుట లోకంలో యేసే కాదుగాని అందరూ చేయగలరు. దైవ చిత్తమేమంటుంది? పాపి మారుమనస్సు పొందాలంటుంది. పాపాన్ని విడిచి పెట్టాలంటుంది. యేసులో సంపూర్ణ దైవత్వాన్ని పై లేఖనంలో చూడగలం. యేసు వారితో ఏమన్నారు?

'మీలో' పాపంలేనివాడు మొట్టమొదట రాయి వేయమన్నారు. ఎవరూ వేయలేదు. చిన్నవాని నుండి పెద్దల వరకు అక్కడున్న అందరూ వెళ్లిపోయారు. మరి అక్కడున్న యేసు కూడా ఆమెపై రాయి వేయకపోవుటకు కారణం.... 'మీలో' పాపంలేనివాడన్నారే గాని 'మనలో' పాపంలేనివాడు అనలేదు. 'మనలో' అని వారందరితో బాటు ఆయన్ను కూడా కలుపుకొని మాట్లాడితే, యేసు తప్పక ఆమె పై రాయి వేయాల్సిందే! కాని, ఆయనలా అన్లేదు. గమనించండి! అటువంటప్పుడు యేసు ధర్మశాస్త్రాన్ని అతిక్రమించిందెక్కడ? వారిని ధర్మశాస్త్రం ప్రకారం రాయి వేయమన్నారుగా? కాబట్టి ఆయన ధర్మశాస్త్రాన్ని అమలుపర్చారు. ఆయన రక్షించడానికే వచ్చానన్నారు. పాపియైన ఆమెను రక్షించారు. ఆయన అబద్ధికుడు కారు. ఆయన ఉన్నతత్వం వ్యభిచారిని 'అమ్మా' అని సంభోదించుటలోనే కన్పడుతుంది. మనలో ఓ వ్యభిచారిని ఎందరు అలా 'అమ్మా' అని పిలువగలరు! ఆలోచించాలి. ఆమెను 'అమ్మా' అని పిలుచుటలోనే కాదుగాని ఆయన వంశావళిలో కూడా పితరుల స్థానంలో వ్యభిచార స్త్రీని చూడగలం. వంశావళిలో పితరులస్థానంలో ఇచ్చిన విలువే తన బ్రతుకు కాలంలో కూడా యేసు వ్యభిచారిణికిచ్చారు. ఆమెను 'అమ్మా' అని సంబోధించి వ్యభిచారిణికి అమ్మ స్థానం కల్పించారు. అది దైవలక్షణం. లేఖన నెరవేర్పు. అట్టి లక్షణాలు సంపూర్ణంగా కలిగియున్న యేసు బైబిల్లో వ్రాయబడినట్లు దేవుని కుమారుడే సుమా! మాబోటి వారందరికి మార్గదర్శులే గాక పూజార్హులు కూడా.

**-వైకెయార్**

**మరిన్ని ప్రశ్నలు వాటికి జవాబులు రాబోవు క్రైస్తవనాడు పేపర్లలో. తప్పక చదవండి.. చందాదారులై ప్రోత్సహించండి. అలాగే మీకున్న ప్రశ్నలైనా సందేహాలైనా విశాఖ కార్యాలయానికి వ్రాయండి.**

## విశ్వాసి - విధేయత

**సహోదరి వివేకవతి. జో**
**విజయనగరం**



**ఆయన, కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను.(హెబ్రీ5:8)**

యేసు సర్వమానవాళికి విమోచన మార్గం చూపడానికి తన మహిమను వదలి ఇహలోకంలో అవతరించాడు. మనలను శాపంనుండి విమోచించడానికి తాను బలి పశువుగామారి. విమోచనా కార్యక్రమాన్ని పూర్తిచేసాడు. వినమ్రతతో ప్రతివిషయంలోను తండ్రి చిత్తాన్ని అన్వేషించాడు, లోబడుటను మనకునేర్పాడు. దేవుని కుమారునిగా మనలను పాపవిముక్తులనుగజేసి విమోచన గావించాడు. అంతేకాని ఆయన దేవుని కుమారుడిగ కావడానికి కాదు. మనల్నిలోబడమని మనపై వత్తిడిని కలుగజేయడు. లోబడడం, లోబడపోవడం అనేది మన అంతరాత్మపై ఆధారపడి ఉంటుంది. మన దైనదిన జీవితంలో మనం ఇతరులకు లోబడవలసి అనేక సందర్భాలు ఎదురౌతాయి. అప్పుడే మన విధేయత వెల్లడౌతుంది. అయితే ఆయనయందు మన జీవం దాచిపెట్టబడియున్నది. ఆసత్యాన్ని ఆయన కృపాసహితమైన మూర్తి మంత్వాన్ని గ్రహించినపుడు యేసు విధేయతకు మారుపేరని నిజస్వరూపం ఆయనలో ఉందనే నిగూఢమైన భావాన్ని గ్రహించగలుగుతాం. అప్పుడు ఆయన చూపిన విధేయత మన అవిధేయతను గుర్తు చేస్తుంది. ఆయన చూపిన కృప మన హృదయాంతరాళము లోనికి చొచ్చుకొని పోతుంది. అప్పుడు మనంతట మనమే ఆయన ఆధిపత్యానికి లోబడాలనే హృదయ స్పందనకులోనౌతాము. మన విధేయత వలన ఎదుటి వారికి చైతన్యం రావాలి. అదే నిజవిశ్వాసిలోని వినమ్రత. మన దైనందిన కార్యక్రమాల్లో చిన్న చిన్న విషయాల్లో మనం అహంతో విఱ్ఱవీగుతుంటాం. ఆ అహమే శుద్ధాత్మని కాపుదలకు అడ్డుబండగా తయారవుతుంది. బలహీనులుగా నిస్సహాయులుగా తయారు చేస్తుంది. అలా అని 'శుద్ధాత్ముడు' మనలను అర్ధాంతరంగా వదలి అంతర్ధానమైపోడు. అదే తండ్రి, తనయ, శుర్ధాత్ములోని అన్యోన్యత. అంతటి మహాద్భాగ్యము మన చెంతనే ఉంది. అనుదినం ఆయన పాదాల చెంత చేరి మన అంతరంగం స్వభావాల్ని ఆయన ముందర పరచుకొని శుద్ధిచేసుకోవాలి. ఆయన తన వెలుగులో మన అంతరాత్మను పరిశోదించి చూస్తాడు. తన కృపను విస్తరింప జేస్తాడు. "నీవువెళ్లి నీ సహోదరునితో సమాధానపడు'' అన్న ప్రభుని వాక్కు. మనలో ప్రేరేపణకల్గిస్తుంది. అదే మనం సమాధాన పడడానికి నాందిపల్కుతుంది. ప్రభువుకు మనం చూపించే విధేయత అదే. అప్పుడు మనం ఆనందంగా ఉండగల్గుతాము. మన విధేయత క్రీస్తు ప్రేమను వెల్లడి చేసేదిగా చిగురించి వృద్ధిపొందాలని ప్రభుని వేడుకొందాం అనునిత్యం.

**లోకోక్తి : ❖ మనిషి చనిపోయిన తరువాత నిలిచేదే నిజమైన కీర్తి. చితిమంటలు ఆరిన తరువాత కీర్తి జ్యోతులు వెలుగుతాయి. - విలియం హాజిలిట్**



## చాకిరేవు



-ఎడిటర్

**దే**వుని కిష్టులంగావాలంటే ముందుగా ఆయనెవరో మనకు తెలియాలి. ఆయన ఉద్దేశాలేంటో తెలియాలి. వాటిని మనం ఇష్టపూర్వకంగా ప్రేమించాలి. చదివి ధ్యానించాలి. వాటిని మన బ్రతుకుల్లో అన్వర్తించుకొని చూపాలి. ఆయన నీతిని మనం వెంబడించాలి. ఇవన్నీ చేసి దేవునికిష్టులమవాలంటే... ★ **దేవుని గూర్చిన జ్ఞానం నాకిష్టమైనది** అనగలగాలి.

పై లేఖనాన్ని బట్టి దేవుని గూర్చి సంపూర్తిగా వ్రాయబడిన బైబిలును అనుదినం పఠించాలి. దివారాత్రాలు ధ్యానించాలి. అపుడే దేవుని కనుదృష్టి మనపై పడుతుంది. తన గ్రంథాన్ని పరిశోధిస్తూ, తనను వెదకు వారిని గూర్చి ఆయనే వెదుకుతున్నారని బైబిల్లో గల మరో లేఖనాన్ని బట్టి మనం ఆయన దృష్టిలో పడగలం. అందుకు నిదర్శనంగా బైబిల్లో గల ఈ వాక్యం చదవండి...

★ **వివేకము కలిగి దేవుని వెదకువారు కలరేమో అని యెహోవా ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను.**

దేవుని నీతిని, రాజ్యాన్ని వివేకముతో వెదికేవారిని దేవుడే ఆకాశమునుండి చూచి పరిశీలిస్తారు అని గ్రహించాం. దేవుడే మనలను చూస్తుంటే మనమనేక విధాలుగా దీవెనకు పాత్రులమవుతాం. లోకానికి వింతగా, ఆశ్చర్యంగా మన జీవితము కన్పడుతుంది. దేవుని ఎరుగుతున్న కొలదీ ఆయన కుమారులైన యేసుక్రీస్తుద్వారా ఆయన మన యెడల చేసిన కార్యాలనూ ఎరుగగలం. వాటి ద్వారా మనం నీతిమంతులముగా తీర్చబడి దైవ కృపకు పాత్రులవుతాం. తద్వారా జరిగే ఆశ్చర్యకరమైన విషయమేంటంటే మనం దేవునికి పిల్లలంగా మారి వారసులమగుటయే. అట్టి స్థితి మనకిచ్చిన 'దేవునికి స్తోత్రము'. ఆయన వారసులకు భయమెందుకు? 'లోకంలో' ఘనులుగా గుర్తించబడుతున్న వారి వారసులే ఘనంగా తిరుగుతూ బ్రతుకుట చూస్తున్నాం. మరి సర్వోన్నతుడైన దేవుని వారసులమైన మనకు భయముండుట సమంజసమా? ఆలోచించాలి. దేనికి భయం? ఈ లోకపు జీవనానికా? లోకులలా ఆలోచిస్తూ జీవిస్తారేమోగాని మనకా భయమేలేదు. ఇహలోకంలో క్రీస్తు ఇచ్చు శాంతి

# దేవునికిష్టుడవా? భయపడక్కర్లే!

సమాధానాలతో జీవింపజేయుటయేగాక, నిత్యజీవంతో పరలోకంలోనూ మనందర్ని చేర్చుకొనుట దేవునికి తగును. అది మనకు దేవుడు తన కుమారుని ద్వారా ఇచ్చిన ఉచిత కృప. అట్టి కృపపొందిన మనకు లభ్యమయ్యేది దేవుని రక్షణ. ఆ రక్షణ తన కుమారుని ద్వారా దేవుడు చేసిన ఏర్పాటు. ఆ రక్షణే మనల్ని ఇహమందు కాపాడుతూ పరలోకవాసుల్ని చేస్తుందనుటలో సందేహమేలేదు! దేవుని వారమైన తర్వాత కలిగే రక్షణను గూర్చి తెలుపుటకు ఇశ్రాయేలీయులను సాదృశ్యంగా తీసుకొని వ్రాయించిన లేఖనాన్ని చదివి, మనహృదయాల్లో నింపుకొని, ధైర్యంగా జీవిస్తూ ఆయన్ను స్తుతిద్దాం.

★ **వారు (ఇశ్రాయేలీయులు) జనమునుండి జనమునకు రాజ్యము నుండి రాజ్యమునకును తిరుగులాడుచుండగా 'నేను అభిషేకించిన' వారిని ముట్టవలదనియు, నా ప్రవక్తలకు కీడు చేయవద్దనియు సెలవిచ్చి ఆయన 'ఎవరినైనను' వారికి హింసచేయనియ్య లేదు. వారి నిమిత్తము రాజులను గద్దించెను.**

మనం క్రీస్తువలన దేవుని ఇశ్రాయేలీయులం. కాబట్టి పై వాక్యం మనకీ వర్తిస్తుంది.

★ **బలవంతులగు పగవారు నన్ను ద్వేషించువారు నాకంటే బలిష్టులైయుండగా... నన్ను రక్షించెను... నేను ఆయనకు 'ఇష్టుడను' గనుక ఆయన నన్ను తప్పించెను.**

పై లేఖనాల్లో గల దేవుని ఉద్దేశం గ్రహించుట శ్రేష్టము. తద్వారా ఆయనకు 'ఇష్టులుగా' జీవించుటకై లేఖనాలను అనుదినం ధ్యానించి ఆచరించుట మరి శ్రేష్టము.

★ **దైవ దృష్టికి 'ఇష్టుడగు' వానికిచ్చుటకై ప్రయాసపడి పోగుచేయు పనిని ఆయన పాపాత్మునికి నిర్ణయించును.**

ఇన్ని రకాలుగా తన కిష్టులైన వారందర్నీ కాపాడుతున్న 'దేవునికి స్తోత్రము'.

### టిప్స్

❑ దుస్తుల మీద హెయిర్ డై మరకలైతే సగానికి కోసిన ఉల్లిపాయ చెక్కతో రుద్ది ఆ తర్వాత ఉతకండి.

❑ వేడి నీటిలో నిమ్మరసం వేసి కొంత సేపు పాదాలను ఉంచినట్లైతే నొప్పులు తగ్గి విశ్రాంతి కలుగుతుంది.






❖ కిట్‌క్యాట్ చాక్లేట్స్ అమ్మకాలు 1935నుంచి మొదలయ్యాయి.




❖ రెండో ప్రపంచ యుద్ధంలో 57దేశాలు పాల్గొన్నాయి.



❖ వానచినుకు గంటకు ఏడుమైళ్ల వేగంతో కిందికి పడుతుంది.

❖ గబ్బిలాలు ముప్పై సంవత్సరాలు జీవిస్తాయి.

❖ భూమికున్న చలన గుణంవల్ల మిగిలిన దిక్కులకంటే ఓ వస్తువును పడమటికి విసిరేస్తే ఎక్కువ దూరం వెళ్తుంది.



❖ 1869 వరకు ప్రపంచానికి వజ్రాలను అందించిన ఏకైక దేశం భారత్.

❖ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కంప్యూటరీకరించిన తొలి నగరం టోరంటో(కెనడా).

❖ ఈఫిల్ టవర్‌లో ఇరవై ఐదు లక్షల రివిట్లు ఉంటాయి.

❖ ప్రపంచ వ్యాప్తంగా (అన్నిదేశాల్లో కలుపుకుని) ఎక్కువగా పండే పంట ద్రాక్ష.



❖ బ్రిటన్ యువరాజు చార్లెస్, ఆయన కొడుకు విలియం ఇద్దరూ ఒకే విమానంలో ఎప్పుడూ ప్రయాణించరు... ఏ ప్రమాదమైనా జరగొచ్చన్న అనుమానంతో.

❖ రష్యా చక్రవర్తి పీటర్ ద గ్రేట్ హయాంలో గడ్డాలు పెంచినవారికి ప్రత్యేక పన్ను విధించారు.


❖ మనదేశంలో అమ్మే మెడిసిన్స్‌లో 20శాతం నకిలీవేనట.

❖ ఆస్ట్రిచ్‌గుడ్డును ఉడకపెట్టడానికి నాలుగు గంటలు పడుతుంది.

❖ అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమనౌకలో ఒక్క కిలో బరువు పెరిగితే అది నేలను విడిచి పెట్టడానికి 530 కిలోల ఇంధనం అదనంగా అవసరం అవుతుంది.

❖ 'అకాడమీ' అవార్డు సినిమాలకు, 'గ్రామీ' అవార్డు సంగీతానికి గొప్ప పురస్కారం అయినట్టే 'టోనీ అవార్డు' స్టేజి నాటకాలకు అత్యున్నత పురస్కారం.

❖ విశ్వంలో మొత్తం పది బిలియన్లకు పైగా పక్షులున్నాయి.




❖ బ్యాడ్మింటన్‌ను ఒకప్పుడు పూనా అని పిలిచేవారట.

❖ అన్ని బాతులను 'డక్' అనకూడదు. ఎందుకంటే డక్ అంటే ఆడ బాతు అని అర్థం. మగవాటిని 'డ్రేక్స్' అంటారు.

❖ ప్రపంచ జనాభాలో పదిశాతం మంది ఎడమచేతి వాటం ఉన్నవారు.

❖ పెంపుడు కుక్కలు ఎక్కువగా ఉంది అమెరికాలో. ఆ తరువాత స్థానం ఫ్రాన్స్‌ది.




❖ ఎక్కువ ధ్వనితో అరిచే ప్రాణి బ్లూ వేల్. అది చేసే శబ్ద తీవ్రత 188 డెసిబుల్స్.

❖ చాలామంది పదమూడేళ్లకు ఒకసారి తమ వృత్తిని మార్చుకుంటున్నారని ఒక సర్వేలో వెల్లడయ్యింది.

**విశాఖపట్నం**

# యేసుని (వాక్యాన్ని) వెదజల్లే నడకలో డా.పి.జె. స్టీఫెన్‌పాల్








***ఏప్రిల్ 6, విశాఖపట్నం :*** విశాఖలో ప్రముఖ క్రైస్తవబోధకుల్లో ఒకరు డా.పి.జె. స్టీఫెన్‌పాల్. గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఆయన విశాఖలో ప్రార్ధన జరుపుతున్న సుబ్బలక్ష్మి కళ్యాణమండపం నుంచి అనేకమందితో పాదయాత్ర చేశారు. ఈ యాత్ర నగరంలో ప్రముఖ ప్రాంతాలగుండా సాగింది. దారిపొడుగునా ఆయన క్రీస్తును ప్రకటించారు. యేసుక్రీస్తు మానవాళి రక్షణ కోసం చేసిన కార్యాన్ని వివరిస్తూ నడకసాగించారు డా. పి.జె. స్టీఫెన్ పాల్. ఇదే తరహాలో గతేడాదీ ఆయన బృందం చేశారు. ఆ సంగతి 'క్రైస్తవనాడు' పాఠకులకు విదితమే. క్రీస్తుకోసం వేలాదిమందితో 'నడక' విశాఖవాసులకు గతేడాది నూతనానుభవం. ఈ యేడాది అది మరింత విస్తరించింది. చూచినవారనేకుల్లో చర్చలకు దారితీసింది. దీనిపై క్రైస్తవేతరులనేకులు, క్రైస్తవులు కూడా రకరకాల అభిప్రాయాలు వ్యక్తంచేసారు. ఎవరేమన్నా అవన్నీ క్రీస్తును మహిమపరచుటకేనన్న భావన సువార్తాభారం కలిగిన వారిలో నెలకొంది. జరిగిన ఈ కార్యక్రమాన్ని బట్టి వారు ఎంతగానో సంతోషించారు. ఇటువంటి కార్యక్రమం చేపట్టాలన్న తలంపునుబట్టి వారు డా. పి.జె. స్టీఫెన్‌పాల్‌ను కొనియాడారు. దేవుని స్తుతించారు.



# ఓఫీరు వాదన సరికాదు!

ఈ మధ్యే ఓ క్రైస్తవ టివి ఛానల్లో అద్దంకి రంజిత్ ఓఫీర్ పసలేని వాదన వినిపించారు. సమయాన్ని ఈయన దుర్వినియోగం చేస్తూ.. ఇతర సువార్తికులను గురించి మాట్లాడారు. యెహోవా సాక్షులే గాక పి.డి.సుందర్రావు తదితరులు చెబుతున్న సువార్త వల్ల ఎవరికేం ప్రయోజనమని ప్రశ్నించారు. వీరి వాదనవల్ల క్రీస్తు నెరుగని వారు క్రైస్తవులు ఎట్లవగలరని ప్రశ్నించారు. యెహోవాయే దేవుడు. అని యెహోవా సాక్షులు చెప్పుటవల్ల క్రైస్తవేతరులు వారు పూజిస్తున్న వారిని విడచి వస్తారా? వచ్చేందుకు అది సరిపోతుందాయని ప్రశ్నించారు. అలా ఎవరూ మారరు. మీకు యెహోవాయే దేవుడైతే మా దేవుడు మాకున్నాడు అని క్రైస్తవేతరులు ప్రశ్నిస్తే వీరేంచెబుతారన్న విధాన ఆయన మాట్లాడారు. యెహోవా సాక్షులు యేసుని గురించి చెప్పక, ఆయన సర్వలోక పాపక్షమాపణకు తన రక్తం చిందించారు అనీ చెప్పకపోతే ఇతరుల్లో మార్పుకు అవకాశమే లేదన్నారు. ఇది సహేతుకమైన ప్రశ్నేయని చాలామంది క్రైస్తవులూ అంటున్నారు. యేసుని గురించి చెప్పకపోతే ఎవరి దేవుళ్లను వారు పూజించుకుంటారు. వారు యెహోవానే ఎందుకు నమ్మాలి? నమ్మి, వారు పూజిస్తున్న వారిని ఎందుకు విడిచిపెట్టాలి? అని ఓఫీరు ప్రశ్నించుటను కొందరు క్రైస్తవులు సమర్ధించారు. యేసుని గురించి చెబితే పాపక్షమాపణ కొరకు యేసుక్రీస్తు చేసిన కార్యం ఎవరినైనా ఆలోచింపజేయకమానదన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. తద్వారానే ఎవరైనా యేసునొద్దకు, అందరికీ తండ్రియైన యెహోవానొద్దకు వస్తారంటున్నారు. దీనితోబాటే 'జన్మపాపం' పై చేసిన ఆయన వాదన ఏమాత్రం సమర్ధనీయం కాదంటున్నారు. అదేదనగా...

విశాఖలోనున్న ప్రముఖ క్రైస్తవ బోధకులైన పి.డి.సుందర్రావు, ఆయన శిష్యులు చెబుతున్నట్లు మనుష్యులు 'జన్మపాపులు కారు' అన్నమాత్రాన క్రైస్తవేతరుల్లో మార్పు ఎలా వస్తుందనీ మరోప్రశ్న ఆ బోధలోలేవనెత్తారు. ఇది పూర్తిగా ఆయన అవగాహనా రాహిత్యాన్నే సూచిస్తుందని క్రైస్తవులనేకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే, క్రైస్తవేతరులకు చెప్పే సువార్త వేరు. 'మనుష్యులు జన్మతో పాపులు కారని' చెప్పేది క్రైస్తవులకు. అందుక్కారణం అనేకమంది క్రైస్తవులు మనుష్యులు జన్మతోపాపులన్న దుర్భోదలు చేస్తున్నారు. మనుష్యులు జన్మతో పాపులన్నది వారి భ్రమ మాత్రమే. లేఖనావగాహన లేమితో దుర్భోధలు చేసే కొందరు క్రైస్తవులకు కనువిప్పు. మరియు వారి దుర్భోధను నమ్మకుండేట్లు అందరికీ తెలియజేయుటే. అది క్రైస్తవులు నేర్చుకొనే బైబిలుకు సంబంధించిన ఓ పాఠం. దుర్భోధకులకు గుణపాఠం. ఈ విషయమై 'పిల్లలు పాపులు కారని' క్రైస్తవనాడూ వ్రాసింది. తిరిగి ప్రశ్నించ లేని విధంగా దానిపై వివరణా ఇచ్చింది. దాన్ని సహించలేకే అద్దంకి రంజిత్ ఓఫీర్ అలా తన అక్కసు వెళ్లగక్కి ఉంటారన్నది 'క్రైస్తవనాడు' పాఠకుల అభిప్రాయాలేగాక అనేకమంది క్రైస్తవ విశ్వాసులు, నాయకులు, కాపర్ల అభిప్రాయం కూడాను. ఈ మాత్రం అవగాహనలేక అరగంట టివి ప్రోగ్రాంలో ఎక్కువ సమయాన్ని, తద్వారా టి.వి. ప్రోగ్రాంని స్పాన్సర్ చేసినవారి ధన్నాన్ని దుర్వినియోగం చేయుట ఆయనకు తప్పనిపించలేదా అని ప్రశ్నిస్తున్నారు. ఇతరులు సమయాన్ని, ధన్నాన్ని దుర్వినియోగ పరుస్తున్నారనుట కంటే ఆయన తన అరగంట సమయాన్ని సద్వినియోగం చేసుకొనుట ఎట్లో నేర్చుకోవాలని అంటున్నారు. అసలు టివిలో చెబుతున్నది సువార్తా? వాటిని అన్యులు చూస్తున్నారా? దాన్ని విని అనేకులు మారిపోతారా? ఇత్యాది ప్రశ్నలు క్రైస్తవ ఛానళ్లో 'సువార్త' చెబుతున్నామనే భ్రమలో ఉన్నవారు గమనించుకోవాలంటున్నారు. తమనుతామే ప్రశ్నించుకోవాలంటున్నారు? ఈ ప్రశ్నలు వారిని చలింపజేసేనా? తదనుగుణమైన మార్పు అట్టి బోధకుల్లో వచ్చేనా అన్నది మిలియన్‌డాలర్ ప్రశ్నే. వారిలో అట్టిమార్పు విశ్వాసులకు కన్పడేదెన్నడో! వేచి చూస్తామంటున్నారు ఈ విషయాలను విన్న విశ్వాసులు. దీనిపై వారి స్పందనెలా ఉంటుందో చూడాల్సిందే.

## టిప్స్



పాత్రలు శుభ్రపడడంతోపాటు మంచి వాసన రావాలవాలంటే.. పాత్రలను శుభ్రం చేసిన తర్వాత సోడాబైకార్బనేట్ కలిపిన నీటిలో ముంచి తీయాలి లేదా శుభ్రం చేసే ముందు వాటి మీద సోడాబై కార్బనైట్ కలిపిన నీటిని చల్లాలి.

ఫ్రీజ్‌ను శుభ్రం చేయడం పూర్తయ్యాక ఒకమూల కప్పులో సోడాబైకార్బనేట్ వేసి పెడితే పదార్థాల వాసన పట్టకుండా తాజాగా ఉంటుంది.






కొబ్బరిపాలతో వంట చేసేటప్పుడు అవి విరిగిపోకుండా చూసుకోవాలి. అందుకోసం కొంచెం కార్న్‌ఫ్లోర్ చల్లటి నీటిలో కలిపి కొబ్బరి పాలలో పోయాలి.

వామును చిన్న వస్త్రంలో మూటలా కట్టండి. దీన్ని జరీ పనితనం ఉండే పట్టుచీరల పక్కన ఉంచండి. ఇలా చేస్తే జరీ రంగుమారదు.





ఫ్రూట్‌సలాడ్‌కోసం తరిగిపెట్టుకున్న పండ్ల ముక్కలు రంగుమారి.. వడలిపోయినట్లు కనిపిస్తున్నాయా! కంగారుపడకండి. కొద్దిగా తేనెను పండ్లముక్కలపై చిలకరించండి. నిమిషాల్లో తాజాదనాన్ని సంతరించు కుంటాయి. మంచి రుచిగానూ ఉంటాయి.

# ఆరాధన టి.వి. ఆధ్వర్యంలో... రన్ ఫర్ జీసస్

## విజయనగరం

**ఏప్రిల్ 7 :** ప్రముఖ క్రైస్తవనాయకులు, స్థానిక సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ సెక్రటరీ 'సంఘమిత్ర' డా. ఆర్.ఎస్. జాన్ పర్యవేక్షణలో 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం, పరిసర ప్రాంతాలోనున్న అనేకమంది కాపర్లు, విశ్వాసులు, నాయకులు పాల్గొన్నారు.






▲ సిమ్స్ చర్చిలో... పార్థిస్తున్న కాపర్ల మధ్య 'సంఘమిత్ర డా. ఆర్. ఎస్. జాన్ (ఎడమనుంచి మూడవ వ్యక్తి)

▼ ర్యాలీ దృశ్యం




## యలమంచిలి (విశాఖజిల్లా)



**ఏప్రిల్ 7 :** సి.బి.సి.ఎన్.సి. నాయకులు, యలమంచిలి ఆంధ్ర సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అడ్వైజర్ టి.డి.ఎన్.కుమార్ పర్యవేక్షణలో 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం యలమంచిలి ప్రాంతంలో సాగింది. ఈ కార్యక్రమంలో యలమంచిలి తదితర ప్రాంత క్రైస్తవులనేకులు, కాపర్లు, నాయకులు పాల్గొన్నారు.




ర్యాలీ దృశ్యాలు...

▼ ర్యాలీలో మాట్లాడుతున్న టి.డి.ఎస్. కుమార్




ముత్యాల సరాలు, రత్నాల రాసులు, పుష్యరాగాలు, వజ్ర వైడూర్యాలు, మరకత మాణిక్యాలు

పచ్చలు, నీలాలు, మణులు, కెంపులు

## జీసస్ మృత్యుంజయుడా!

జీసస్ చనిపోయినరోజు Good Friday. మళ్లీ బ్రతికినరోజు Easter Sunday. జీసస్ జీవిత చరిత్ర పుస్తకం కోసం వ్రాయండి. ఉచితం.

ఎడిటర్, నిరీక్షణ, పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార, విశాఖపట్నం-13.

పచ్చలు, నీలాలు, మణులు, కెంపులు

ముత్యాల సరాలు, రత్నాల రాసులు, పుష్యరాగాలు, వజ్ర వైడూర్యాలు, మరకత మాణిక్యాలు

## వెల్‌కంబోర్డ్ పెట్టిన మనిషి!



**బ్రదర్ రత్నకుమార్**
ఒలీవాచర్చి,
చిలకలూరిపేట, గుంటూరు
మరియు వనస్థలిపురం,
హైద్రాబాదర్

బైబిల్లో ఓ అంశాన్ని గూర్చి మాట్లాడుతూ... పందుల్లోకి వెళ్లేందుకు దెయ్యాలు యేసుని పర్మిషన్ అడిగాయి. మనలోకి వెళ్లేందుకు మాత్రం అడుగుతున్నాయా? లేదు! ఎందుకంటే మనిషి 'వెల్‌కంబోర్డు' పెట్టాడు. అందువల్ల అడగక్కర్లేదు.

పందులు తమకిష్టంలేని చోటుకి పరుగెత్తుకెళ్లి చచ్చాయి. అలాగే దెయ్యం లోపల దూరితే ఇష్టంలేని చోటుకి పరుగెత్తిస్తాయి. దేవునికి దూరం చేస్తాయని ఓ క్రైస్తవ ఛానల్లో బ్రదర్ రత్నకుమార్ చెప్పారు.



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20